



epaper. aksharakalam. com

# అక్షరకలం
తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com






సంపుటి : 17 సంచిక : 173 | 01-08-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


### ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై
# సుప్రీంకోర్టు కీలక తీర్పు

- ఈ వ్యవహారంలో స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు
- ఈ మేరకు సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ
- న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీనిపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివి జన్ బెంచ్ ఇచ్చి న తీర్పు ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయస్థా న మే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చింది.

వార్త 2లో





### ప్రభుత్వం చేతికి కాళేశ్వరం
# కమిషన్ రిపోర్టు

- 15 నెలల పాటు 115 మందిని విచారించి తుది నివేదిక సిద్ధం చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసిన జస్టిస్ పీసీ ఘోష్
- సీల్డ్ కవర్ లో నివేదిక అందజేత

అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ తాజాగా తన నివేదికను సమర్పించింది. ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం 2024 మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణంపై విచారణ జరిపింది.మొత్తం 115 మందిని విచారించి సాక్ష్యాలను నమోదు చేసింది. విచారణకు సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి తాజాగా ప్రభుత్వానికి అందజేసింది. ఈ మేరకు నివేదికను సీల్డ్ కవర్ లో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసినట్లు అధికార వర్గాల సమాచారం.

## ప్రపంచంలో అత్యధిక వలసదారులు భారత్ నుంచే: ఐక్యరాజ్యసమితి



వార్త 2లో


## ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం

- ఎర్రవెల్లిలోని తన నివాసంలో సమావేశమైన ముఖ్యమంత్రి
- మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు
- సత్యమేవ జయతే అంటూ బీఆర్ఎస్ ట్వీట్



వార్త 2లో

2 లో..



## గుజరాత్‌లో స్వల్ప భూకంపం

రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.3గా నమోదు కచ్ జిల్లాలోని బేలాకు నైరుతి దిశలో 16 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదన్న అధికారులు

### ఉప ఎన్నికకు మూడు నెలల సమయం
# ఉంది... సిద్ధంకండి

- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్
- తన తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్న కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్

పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మూడు నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

2



2



## భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు
ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ట్రంప్ స్పందన
భారత్, రష్యా వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయన్న ట్రంప్
దిమిత్రీ ఇంకా అధ్యక్షుడ్నని అనుకుంటున్నారని ఆగ్రహం

## హైదరాబాదులో సంచరిస్తున్న చిరుత ఎట్టకేలకు చిక్కింది!

గత 12 రోజులుగా హైదరాబాదు శివారు ప్రాంతాల్లో చిరుత కలకలం

8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు చేసిన అధికారులు

మొయినాబాద్ ఎకో ట్రెక్ పార్కులో ఏర్పాటు చేసిన బోనులో చిక్కిన వైనం

గత 12 రోజులుగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని ప్రజలను భయాందోళనకు గురిచేసిన చిరుతపులి ఎట్టకేలకు బోనులో చిక్కింది. మంచిరేవులలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కినట్లు అధికారులు ప్రకటించారు.గత రెండు వారాలుగా నగర శివారులో చిరుత సంచారం స్థానికులను కలవరపెట్టింది. మృగవని పార్కు గ్రేహౌండ్స్ పరిధిలో ఈ చిరుత సంచారం తీవ్ర కలకలం రేపింది.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు

**ఈ వ్యవహారంలో స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు**

**ఈ మేరకు సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ**

**న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు**

అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీనిపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివి జన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయస్థా నమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ సందర్భ ంగా 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్' అన్న సూత్రం వర్తించకూ డదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, తెలంగాణలో 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ తరపున గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌ని బీఆర్ఎస్ కోరింది. స్పీకర్ ఏ నిర్ణయమూ తీసుకోకుండా ఉండటంతో ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హైకోర్టుకు వెళ్లింది. హైకోర్టు.. స్పీకర్‌ను 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పగా.. స్పీకర్.. తనను ఆదేశించే అధికారం హైకోర్టుకు లేదు అన్నారు. దాంతో విషయం సుప్రీంకోర్టుకు చేరింది. ఇప్పుడు సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. తాము స్వయంగా వేటు వెయ్యలేమన్న సుప్రీంకోర్టు.. దీనిపై మూడు నెలల్లో స్పీకరే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

# ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం

**ఎర్రవెల్లిలోని తన నివాసంలో సమావేశమైన ముఖ్యమంత్రి**

**మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు**

**సత్యమేవ జయతే అంటూ బీఆర్ఎస్ ట్వీట్**

అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

**సత్యమేవ జయతే అంటూ బీఆర్ఎస్ ట్వీట్**

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీఆర్ఎస్ 'ఎక్స్' వేదికగా స్పందించింది. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేసింది. తెలంగాణలో ఉప ఎన్నికలు అనివార్యం కానున్నాయని పేర్కొంది.

# గుజరాత్‌లో స్వల్ప భూకంపం

**రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.3గా నమోదు**

**కచ్ జిల్లాలోని బేలాకు నైరుతి దిశలో 16 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం**

**ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదన్న అధికారులు**

గుజరాత్‌లోని కచ్ జిల్లాలో గురువారం ఉదయం స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.3గా నమోదైనట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్మాలాజికల్ రీసెర్చ్ (ఐఎస్ఆర్) వెల్లడించింది. భూకంపం ఉదయం 9.52 గంటల ప్రాంతంలో సంభవించిందని తెలిపింది. కచ్ జిల్లాలోని బేలాకు నైరుతి దిశలో 16 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం కేంద్రీకృతమైనట్లు ఐఎస్ఆర్ పేర్కొంది. ఈ స్వల్ప భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని జిల్లా విపత్తుల నిర్వహణ అధికారి వెల్లడిం చారు. కచ్ జిల్లా భూకంపానికి వెరీ హై రిస్క్ జోన్ అని పేర్కొన్నారు. తక్కువ ప్రకంపనలతో ఇక్కడ తరుచుగా భూంకపాలు సంభవిస్తాయన్నారు. కాగా, 2001లో సంభవించిన భూకంపం వల్ల కచ్‌లో 13,800 మందికి పైగా చనిపోయిన విషయం తెలిసిందే. అలాగే 1.67 లక్షల మంది గాయపడ్డారు.

# ఉప ఎన్నికకు మూడు నెలల సమయం ఉంది... సిద్ధంకండి

**సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్**

**తన తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్న కేటీఆర్**

**పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్**

పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మూడు నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని ఆయన పేర్కొన్నారు. సీజేఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు తీర్పు నిరూపించిందని కేటీఆర్ అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని చెప్పిన రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తారని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తాను చెప్పే మాటలకి, నీతినియమాలకు కట్టుబడి ఉండాలని సూచి ంచారు. దమ్ముంటే, నిజాయతీ ఉంటే అనర్హత వేటు విషయంలో 'పాంచ్ న్యాయ్' పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ అధికారాలను అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని ఇకపై అవహేళన చేయబోరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారిన పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరఫున సుప్రీంకోర్టులో వాదించిన న్యాయ బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికైన పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా, కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాది మంది కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతిమంగా సత్యం, ధర్మం గెలిచాయని ఆయన పేర్కొన్నారు.

# భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

**ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ట్రంప్ స్పందన**

**భారత్, రష్యా వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయన్న ట్రంప్**

**దిమిత్రీ ఇంకా అధ్యక్షుడ్నని అనుకుంటున్నారని ఆగ్రహం**

అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్

భారత్‌తో రష్యా ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు అభ్యంతరం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ దేశాలు వారి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చుకుం టున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ఆయన మరోసారి స్పందించారు. భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోందని, అందుకే న్యూఢిల్లీతో తాము చాలా తక్కువగా వ్యాపారం చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రష్యా, అమెరికా కలిసి ఎలాంటి వ్యాపారాలు చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు. భారత్ దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని ఆయన వెల్లడించారు. ఈ సం దర్భంగా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్‌పై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతోందని దిమిత్రి అంటున్నారని, బహుశా తనే ఇంకా అధ్యక్షుడిగా ఉన్నానని భావిస్తున్నాడేమోనని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# ప్రపంచంలో అత్యధిక వలసదారులు భారత్ నుంచే: ఐక్యరాజ్యసమితి

**2024 నాటికి వరల్డ్‌వైడ్‌గా 1.85 కోట్ల మంది ప్రవాస భారతీయులు**

**ఇది ప్రపంచ వలసదారుల్లో 6 శాతం అన్న ఐక్యరాజ్యసమితి**

**ప్రపంచవ్యాప్తంగా 30.4 కోట్ల మంది అంతర్జాతీయ వలసదారులు**

**2020లో ఈ సంఖ్య 27.5 కోట్లుగా ఉన్నట్లు వెల్లడి**

అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్

అత్యధికంగా యూఏఈలో 32.5 లక్షల మంది భారతీయులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వలసదారుల్లో అత్యధికం భారతీయులే అని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. 2024 నాటికి వరల్డ్‌వైడ్‌గా 1.85 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నట్టు, ఇది ప్రపంచ వలసదారుల్లో 6 శాతం అని పేర్కొంది. ఇక, ప్రపంచవ్యాప్తంగా 30.4 కోట్ల మంది అంతర్జాతీయ వలసదారులు ఉన్నారని తెలిపిం ది. 2020లో ఈ సంఖ్య 27.5 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అంతర్జాతీయ వలసల్లో 1.85 కోట్ల మంది ప్రవాసులతో భారత్ అగ్రస్థానంలో ఉంటే.. ఆ తర్వాత చైనా (1.17 కోట్లు), మెక్సికో (1.16 కోట్లు), ఉక్రెయిన్ (98 లక్షలు), రష్యా (91 లక్షలు) ఉన్నాయి.

**అత్యధిక భారతీయ దయాస్పోరా ఉన్న దేశాలు**

ఒకప్పుడు సౌదీ అరేబియా, పాకిస్థాన్ దేశాలకే పరిమితమైన భారతీయ వలస సముదాయం ఇప్పుడు పశ్చిమ దేశాలకు బదిలీ అయింది. పశ్చిమాసియాలోని ఇండియన్ దయాస్పోరాను తీసుకుంటే యూఏఈలోని మొత్తం జనాభాలో 40 శాతం భారతీయ వలసదారులే ఉన్నారు. ఇక, అమెరికాలో ఇండో అమెరికన్లు రెండో అతిపెద్ద ఆసియన్ గ్రూప్‌గా ఉన్నారు. మొదటి స్థానంలో చైనీస్ అమెరికన్లు ఉన్నారు. యూఏఈలో 32.5 లక్షల మంది భారతీయులు ఉంటే.. అమెరికాలో 31.7లక్షలు, సౌదీ అరేబియాలో 19.5 లక్షలు, కెనడాలో 10.2 లక్షల మంది ఉన్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి డేటా ప్రకారం, పెద్ద సంఖ్యలో భారతీయ వలసదారులకు ఆతిథ్యం ఇస్తున్న ఇతర దేశాలలో ఆస్ట్రేలియా, కువైట్, ఒమన్, పాకిస్థాన్, ఖతార్, బహ్రెయిన్, మలేషియా, యూకే ఉన్నాయి.

# చైనాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన బంగారం షాపు

**నగల కోసం ప్రజలు వెతుకులాట**

**నెట్టింట వైరల్‌గా మారిన దృశ్యాలు**

బీజింగ్,



చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కొందరు ఈ పని కోసం వానలో తడుస్తూ వెతకడం మొదలు పెట్టారు. షాపు ముందు నుంచి కాలువలా వెళ్లిన చోటల్లా వెతుకుతూ కనిపించారు. షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీ-లో జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్రతీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావోఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు. అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణంలోకి చొచ్చుకొచ్చింది. వరద ఉద్ధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు, ఉంగరాలు, చెవి దుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్లు- దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్సులో రీసైకిల్ చేసిన బంగారంతో పాటు భారీగా నగదు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు- తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12కోట్ల పైనే ఉంటుందని వెల్లడించారు. బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటివరకు కేజీ బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇలా వెతుకుతున్న వారిని చూసి మరికొందరుకూడా రంగంలోకి దిగడం విశేషం.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

**పాక్‌తో కలిసి చమురు నిల్వల అభివృద్ధి**


**పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య**

వాషింగ్టన్,

భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే ప్రక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే ప్రక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు. టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు- భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

## ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ?




**న్యూఢిల్లీ**

యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు– ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు– సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు– నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు– ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు– సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# పుస్తకం లాంటిదే మన జీవితం ! (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,**

కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

# సుప్రీం తీర్పు సిఎం రేవంత్‌కు చెంపపెట్టు

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద



**హైదరాబాద్,**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు– పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఎమ్మెల్యే వివేకానంద తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ స్పీకర్ దగ్గర ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడం చరిత్రాత్మకం అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఈ తీర్పు చెంపపెట్టు– లాంటింది. ఉపఎన్నికలు ఎలా వస్తాయి అధ్యక్షా అని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టును తప్పుపట్టేలా వ్యాఖ్యానించారు. ఇపుడు ఉపఎన్నికలు ఎలా వస్తాయో సుప్రీం కోర్టు చెప్పింది అని వివేకానంద తెలిపారు. సీఎం అధికార మదంతో రాచరికాన్ని తలపించేలా మాట్లాడిన వ్యాఖ్యలకు విరుద్ధంగా సుప్రీం తీర్పు ఇచ్చింది. సుప్రీం తీర్పు మీద ఏ మాత్రం నమ్మకమున్నా పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి. పార్టీ మారగానే ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యత్వాన్ని కోల్పోయేలా చట్టం తెస్తామని ఏఐసీసీ మేనిఫెస్టోలో చెప్పారు. పాంచ్ న్యాయ్ సూత్రాల్లో అది ఒకటని రాహుల్ చెప్పారు. ఏ మాత్రం తాను మేనిఫెస్టోలో పెట్టిన దానిపై గౌరవమున్నా రాహుల్ ఎమ్మెల్యేల అనర్హత వేటు– కోసం చొరవ చూపాలి అని వివేకానంద పేర్కొన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీది ఓ మాట.. గల్లీలో రేవంత్ రెడ్డిది ఇంకో మాట. ద్వంద్వ ప్రమాణాలకు కాంగ్రెస్ చిరునామాగా మారింది. రేవంత్ ఫిరాయింపులను ప్రోత్సహించడానికి వ్యతిరేకంగా సుప్రీం తీర్పు వచ్చింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ ఆహ్వానిస్తుంది. ఇక మూడు నెలలు ఆగకుండా స్పీకర్ వెంటనే తన నిర్ణయం ప్రకటించాలి. సుప్రీంకోర్టు తాజా తీర్పు మా పార్టీ తొలి విజయం.. ఈ విజయ పరంపర కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా బుద్ధి తెచ్చుకుని వ్యవహారించాలి అని ఎమ్మెల్యే వివేకానంద మండిపడ్డారు.

# సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు షాక్

## ముందస్తు బెయిల్ రద్దు చేసిన సుప్రం మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం




**న్యూఢిల్లీ,**

ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరిం చింది. ఇకపోతే సంజయ్ కోర్టు ముందు లొంగిపోవడానికి మూడు వారాల సమయం ఇచ్చింది. సంజయ్ కస్టడీ కోసం మేజిస్ట్రేట్ కోర్టులో దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని, బెయిల్ కోరుతూ నిందితుడు మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. సంజయ్‌కి ముందస్తు బెయిల్ ఇస్తూ రాష్ట్ర హైకోర్టు 49 పేజీల తీర్పు రాయడంపై గత విచారణ సందర్భంగా ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్ పూర్తి చేసినట్లు– ఉందని వ్యాఖ్యానించింది. నిర్వహించిన ప్రతి సదస్సులో 350 మంది హాజరయ్యారని చూపారు.. ఇదెలా సాధ్యం అని ప్రశ్నించింది. అన్ని సదస్సుల్లో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ లేకుండా ఎలా ఉంటారని విస్మయం వ్యక్తం చేసింది. ముఖ్యమైన పదవుల్లో ఉన్న అధికారులు.. అన్ని చూసుకోవాలి గానీ, ఇష్టానుసారం చేస్తే ఎలా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని–ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ– నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్ –టె–క్నాలజీస్‌కు ఇచ్చి, రూ.1.19 కోట్లు– చెల్లించారు. సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించక పోయినా బిల్లుల పేరిట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

## ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్

**హైదరాబాద్,**

తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్రవేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.



# ధర్మస్థలి మిస్టరీ మరణాలపై దర్యాప్తు

## పారిశుధ్య కార్మికుడి చూపిన చోట తవ్వకాలు

## తాజాగా తవ్విన చోట కొన్ని అవశేషాల గుర్తింపు

బెంగళూరు,

కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం 'ధర్మస్థల' లో అనుమానస్పద మరణాల మిస్టరీపై విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలో కొన్ని శవాలను పూడ్చి పెట్టానని ఒకప్పటి పారిశుధ్య కార్మికుడు చూపించిన ప్రదేశాల్లో తవ్వకాలు చేపట్టింది. ఇందులో ఓ చోట గురువారం కొన్ని అవశేషాలను గుర్తించారు. ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడం గమనార్హం. పారిశుధ్య కార్మికుడి ఫిర్యాదు నేపథ్యంలో ఈ అనుమానాస్పద మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గత సోమవారం నుంచి సిట్ అధికారులు.. అతడిని వెంట తీసుకెళ్లి దర్యాప్తు చేపట్టారు. నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృత దేహాలను పూడ్చిపెట్టినట్లుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తించగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఆరో ప్రాంతంలో మానవ అవశేషాలు బయటపడ్డాయి. వాటిని ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యాబ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాతే వాటి గురించి వివరాలు తెలుస్తాయని సిట్ అధికారులు చెబుతున్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం.లో ఇటీవల మిస్టరీ మరణాలపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేశాడు. 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు– అనుమానాలున్నట్లు– పేర్కొనడం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. 2014 డిసెంబరులో తమ కుటుంబంలోని ఒక యువతిని కొందరు లైంగికంగా వేధిస్తుండడంతో తాము అజ్ఞాతం లోకి వెళ్లిపోయామని ఆ వ్యక్తి చెప్పినట్లు సమాచారం. మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు? వాటిని ఎవరి సహాయంతో తీసుకువెళ్లేవారు? తదితర ప్రశ్నలను సిట్ అధికారులు అడిగి అతడి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

15 నెలల పాటు విచారించిన కమిషన్
కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరలు విచారణ
115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్

హైదరాబాద్,

: కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు– అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు– నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ–(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు– విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు– వెంటనే కమిషన్ ఏర్పాటు–కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు– చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు– ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు– ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# గాజాలో ఆకలి చావులు

**హమాస్‌ను శిక్షించే పేరుతో గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం మొదలుపెట్టి 22 నెలలు కావస్తున్నది. ఆ లక్ష్యం ఎప్పుడు నెరవేరుతుందో తెలియదు గానీ 20 లక్షల మంది గాజావాసులు మాత్రం నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా జరుపుతున్న దాడులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న దురాక్రమణ యుద్ధం అన్ని హద్దులూ దాటిపోయిందని చెప్పవచ్చు. ఇజ్రాయెల్ దాడుల్లో మరణించినవారి సంఖ్య 60 వేలు దాటడం ప్రపంచాన్ని దిగ్భ్రమకు గురిచేస్తున్నది. మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నపిల్లలే కావడం మరీ దారుణం. ఆకాశం నుంచి కురుస్తున్న అగ్నిగోళాలతో బూడిదకుప్పగా మారిన గాజాలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయి. పోషకాహార లోపంతో చిక్కిశల్యమైన పసివాళ్ల ఫొటోలు హృదయాలు ద్రవింపజేస్తున్నాయి. తల్లులు పిల్లలకు పాలసీసాల్లో ఉత్త నీళ్లు పడుతున్నారంటే అక్కడ ఎంతటి దీనస్థితి నెలకొన్నదో తెలుస్తున్నది.సుమారు రెండేండ్లుగా గాజా ఆహార కొరతను ఎదుర్కొంటున్నది. ఇటీవలి కాలంలో ఇజ్రాయెల్ అష్టదిగ్బంధం చేస్తుండటం వల్ల ఆహార పదార్థాలు బాధితులకు చేరుకోవడం గగనమవుతున్నది. ఫలితంగా పోషకాహార లోపం ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు 74 ఆకలిచావులు సంభవిస్తే అందులో 63 ఒక్క జూలైలోనే జరిగాయి. మృతుల్లో 24 మంది ఐదేండ్ల లోపు పసిపిల్లలు కావడం విషాదకరం. గాజాలో ప్రతి ఐదుగురు పిల్లల్లో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వారి సంఖ్య కేవలం రెండు నెలల్లోనే మూడింతలు కావడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. గాజాలో ఆహార సమస్య సంక్షోభంగా మారుతున్నదని ఇది సూచిస్తున్నది. ప్రపంచదేశాలు, ముఖ్యంగా యూరోపియన్ యూనియన్ సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కానీ, ఇజ్రాయెల్ సహాయ బృందాలపైనా దాడులు జరుపుతుండటం తీవ్రమైన మానవీయ సంక్షోభానికి దారితీసింది.**

తక్షణం చర్యలు చేపట్టకపోతే పెద్దఎత్తున ఆకలిచావులు తప్పవని ఐరాస అత్యవసర సహాయ విభాగం అధిపతి కీత్ ఫ్లెచర్ ఒక నివేదికలో హెచ్చరించడం గమనార్హం.ఐరాస అధికారికంగా క్షామాన్ని ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. 'అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదు' అన్నట్టుగా ఇజ్రాయెల్ అనుసరిస్తున్న మొండివైఖరి ఫలితంగా నేడు గాజాలో కృత్రిమ క్షామం నెలకొన్నదన్నది వాస్తవం. ప్రపంచ దేశాలు పంపిస్తున్న మానవతా సాయం సరిహద్దుల్లో మురుగుతుంటే, అటు గాజా పౌరులు ఆకలితో అలమటిస్తున్నారు. హమాస్ పాలన స్థిరపడుతుందనే సాకుతో ఇజ్రాయెల్ ఆహార పదార్థాల సరఫరాను అడ్డుకుంటుండటం విడ్డూరం. ఇన్నాళ్లూ ఆహార కొరత లేదన్నట్టుగా వ్యవహరించిన ఇజ్రాయెల్ 'కొంత మేర' ఆకలి సమస్య ఉన్నట్టు అంగీకరించడం మరీ విడ్డూరం. అంతర్జాతీయంగా విమర్శలు అధికం కావడంతో ఇజ్రాయెల్ దాడులకు రోజువారీగా పరిమిత విరామం అమలు చేయనున్నట్టు ప్రకటించింది. అది 'సంపూర్ణ విరామం'గా ఎప్పుడు మారుతుందా? అని ప్రపంచం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నది.



# అగ్రస్థానంలో అభిషేక్ శర్మ, బుమ్రా, జడేజా

## ఐసీసీ టీ20, టెస్టు ర్యాంకింగ్స్ విడుదల

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగుపర్చుకుని అభిషేక్ (829) టాప్?లోకి దూసుకొచ్చాడు. గత ఏడాది టీ20 ర్యాంకింగ్స్?లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్, ఇటీవల విండీస్?తో జరిగిన ఐదు టీ20ల సిరీస్?కు దూరమయ్యాడు. దీంతో అతను ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు.కాగా, ఐసీసీ బుధవారం టెస్టు, టీ-20 2025 ర్యాంకింగ్స్?ను విడుదల చేసింది.



ఇందులో టీమ్ ఇండియా ప్లేయర్లు అదరగొట్టారు. టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టెస్ట్ ఫార్మాట్?లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్?గా నిలిచాడు. బంగ్లాదేశ్?కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ 305 పాయింట్లతో రెండో ప్లేస్?లో ఉన్నాడు. అతడి కంటే 117 ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించి 422 పాయింట్లతో జడ్డూ ఫస్ట్?లో నిలిచాడు. మూడో స్థానంలో బెన్ స్టోక్స్, నాలుగో ప్లేస్ ముల్డార్, ఐదో స్థానంలో ప్యాట్ కమిన్స్ ఉన్నారు. మాంచెస్టర్?లో జరిగిన నాలుగో టెస్ట్?లో తన కెరీర్?లో తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేసిన వాషింగ్టన్ సుందర్, ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్?లో ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో సుందర్ అందరి దృష్టిని ఆకర్షించాడు.ఇక, టెస్టు ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్? జో రూట్ టాప్ ప్లేస్?ను నిలబెట్టుకున్నాడు. టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో నిలిచాడు. యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్?లో ఉన్నాడు. గిల్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. కివీస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుజా టాప్-5లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్?లో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్?లో కొనసాగుతున్నాడు. భారత పేస్ సంచలనం బుమ్రా 898 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రబాడ, కమిన్స్, హాజిల్ వుడ్, అలీ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 14వ ప్లేస్?లో నిలిచాడు.టీమ్ ఇండియా ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ 829 రేటింగ్ పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి టాప్?లో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ హెడ్ 814 పాయింట్లతో ఒక స్థానం దిగబాకి రెండో స్థానంలో నిలిచాడు. తిలక్ వర్మ (3), సూర్యకుమార్ యాదవ్ (6) టాప్-10 లో చోటు దక్కించుతున్నారు. యశస్వీ జైస్వాల్ 2 స్థానాలు దిగబాకి పదకొండో ప్లేస్?లో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో కివీస్?కు చెందిన జాకబ్ డఫ్ఫీ టాప్?లో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి (3), రవి బిష్ణోయ్ (7) స్థానంలో నిలిచారు. టాప్-10లో వీరిద్దరూ టీమ్ ఇండియా బౌలర్లు మాత్రమే చోటు దక్కించుకున్నారు.



# కేకేఆర్ హెడ్ కోచ్ రాజీనామా

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్ తన పదవికి రాజీనామా చేశారు. బ్రెండన్ మెక్‌కల్లమ్ అనంతరం 2021లో కేకేఆర్ హెడ్ కోచ్ బాధ్యతలు స్వీకరించిన చంద్రకాంత్ పండిట్.. ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ అందించాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ పూర్తిగా టీమ్ మెంటార్ గౌతం గంభీర్‌కు వెళ్లింది. అతను టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంతో చంద్రకాంత్ పండిట్ జట్టును నడిపించాడు. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో కేకేఆర్ దారుణంగా



విఫలమైంది.విన్నింగ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను వదిలేసుకోవడం ఆ జట్టు కొంపముంచింది. అజింక్యా రహానే సారథ్యంలో బరిలోకి దిగిన కేకేఆర్ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. 14 మ్యాచ్‌లకు ఐదు మాత్రమే గెలిచిన కేకేఆర్ మరో ఏడింటిలో ఓడింది. మరో రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి.రూ. 23.75 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్ దారుణంగా విఫలమయ్యాడు. అయితే వెంకటేశ్ అయ్యర్‌కు ఇంత ధర చెల్లించడం వెనుక చంద్రకాంత్ పండిట్ ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్ హెడ్ కోచ్‌గా వెంకటేశ్ అయ్యర్ ఆటను పండిట్ పర్యవేక్షించారు.ఈ కారణంతోనే అతను వెంకటేశ్ అయ్యర్‌ను భారీ ధరకు కొనుగోలు చేశాడు. వెంకటేశ్ అయ్యర్ ఐపీఎల్ 2024 సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేసి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ ఆ జోరును ఐపీఎల్ 2025 సీజన్‌లో కొనసాగించలేకపోయాడు.చంద్రకాంత్ పండిట్ పర్యవేక్షణలో 42 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ 22 విజయాలు సాధించి 18 ఓడింది. మరో 2 మ్యాచ్‌లు ఫలితం తేలలేదు. చంద్రకాంత్ రాజీనామా నిర్ణయాన్ని కేకేఆర్ ధృవీకరించింది. ఎక్స్‌వేదికగా అతనికి వీడ్కోలు పలుకుతూ ఓ పోస్ట్ షేర్ చేసింది.'చంద్రకాంత్ పండిట్ జట్టును వీడేందుకు



సిద్ధమయ్యారు. ఆయన పర్యవేక్షణలోనే కేకేఆర్ ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ విజయాన్ని అందుకునేందుకు ఆయన చేసిన కృషికి మేం కృతజ్ఞులం. ఆయన నాయకత్వం, క్రమశిక్షణ జట్టుపై చెరగని ముద్ర వేశాయి. ఆయన భవిష్యత్తు మరింత బాగుండాలని కోరుకుంటున్నాం.'అని కేకేఆర్ ట్వీట్ చేసింది.చంద్రకాంత్ పండిట్ స్థానాన్ని భర్తీ చేసే కొత్త హెడ్ కోచ్ ఎవరా? అనేది కేకేఆర్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇంగ్లండ్, కేకేఆర్ మాజీ కెప్టెన్ అయిన ఇయాన్ మోర్గాన్ కొత్త హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ కూడా కేకేఆర్ జట్టును వీడుతాడనే ప్రచారం జరుగుతుంది. అతని స్థానాన్ని ప్రస్తుత మెంటార్ డ్వేన్ బ్రావోతో భర్తీ చేయాలని కేకేఆర్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్ అవుట్!!

## ఐదో టెస్టు కోసం ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

ఇంగ్లండ్ భారత్‌తో జరిగే ఐదో టెస్ట్ కోసం తమ ప్లేయింగ్ లెవెన్‌ను ప్రకటించింది. ఆశ్చర్యకరంగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ జట్టు నుంచి అవుట్ అయ్యారు. బెన్ స్టోక్స్ స్థానంలో ఓలీ పోప్ ఐదో టెస్ట్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ప్లేయింగ్ లెవెన్‌లో స్టోక్స్ స్థానంలో యువ స్టార్ బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్‌కు అవకాశం లభించింది. స్టోక్స్‌తోపాటు స్పిన్ ఆల్ రౌండర్ లియామ్ డాసన్ కూడా ఐదో టెస్ట్ నుంచి వైదొలిగాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరుగుతుంది. ఇంగ్లండ్ ఈ టెస్ట్ మ్యాచ్ కోసం నలుగురు ఫాస్ట్ బౌలర్లను తమ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చింది. ఇంగ్లీష్ జట్టులో ఒక్క స్పిన్నర్ కూడా లేకపోవడం కూడా ఆశ్చర్యకరం. అదే సమయంలో, భారత జట్టు ఈ మ్యాచ్‌లో ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది.ఇంగ్లండ్ డేంజరస్ ఫాస్ట్ బౌలర్



జోఫ్రా ఆర్చర్ కూడా ఐదో టెస్ట్ నుంచి దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరాడు. మొత్తం నలుగురు ఆటగాళ్లను ఐదో టెస్ట్ నుంచి తొలగించారు. ఇందులో ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, కెప్టెన్ బెన్ స్టోక్స్, స్పిన్ ఆల్ రౌండర్ జోఫ్రా ఆర్చర్ ఉన్నారు. వీరందరి స్థానంలో జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరారు.

ఐదో టెస్ట్ కోసం ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్– జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్.




భారత్, ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జూలై 31న ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఆతిథ్య ఇంగ్లండ్ సిరీస్‌లో 2–1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే టీమ్ ఇండియా ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి, ఒకవేళ ఈ టెస్ట్ డ్రాగా ముగిసినా సిరీస్ ఇంగ్లీష్ జట్టుకే దక్కుతుంది.

5వ టెస్ట్ కోసం ఇంగ్లాండ్ ఆడే 11:

జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్ (కెప్టెన్),జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జామీ ఓవర్టన్, జోష్ టంగ్



# భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా

## శార్దూల్ ఠాకూర్‌కు మొండిచేయి!?

## కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చేరే వకాశం

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ భారత్ ఓడిపోకూడదంటే నిర్ణయాత్మక చివరి టెస్టులో నెగ్గాల్సి ఉంటుంది. ఓవల్ టెస్టులో భారత జట్టు నెగ్గితే సిరీస్ 2–2తో డ్రా అవుతుంది. లేకపోతే సచిన్ టెండూల్కర్ – అండర్సన్ ట్రోఫీని భారత్ కోల్పోక తప్పదు. భారత క్రికెట్ జట్టు 5వ టెస్ట్ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. టెస్ట్ సిరీస్‌లో చివరి టెస్ట్ లండన్‌లోని ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతుంది. చివరి టెస్టులో భారత జట్టులో ప్లేయింగ్ 11లో చాలా మార్పులు ఉండవచ్చు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో మరో బౌలర్ ఆడతాడని మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భావిస్తున్నాడు. ఇంగ్లాండ్ తో జరగనున్న 5వ టెస్టుకు వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11 టీమ్‌ను ప్రకటించాడు. మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో అన్షుల్ కంబోజ్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. నాల్గవ టెస్ట్‌లో ఆ పేసర్‌కు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. చివరి జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌ను చేర్చాడు. అర్షదీప్ కనుక తుది జట్టులో అవకాశం దక్కించుకుంటే అతడి టెస్ట్ అరంగేట్రం అవుతుంది. ఇదే సిరీస్ లో ఇదివరకే సాయి సుదర్శన్, ఆకాష్ దీప్, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేశారు. సాయి సుదర్శన్‌కు జాఫర్ తన లిస్టులో నమ్మకంతో అవకాశం ఇచ్చాడు. అతను నాల్గవ టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే మొదటి ఓవర్‌లో డకౌట్ అయ్యాడు. సిరీస్ లో అరంగేట్రం మ్యాచ్ లోనూ తొలి ఇన్నింగ్స్ డకౌట్ తో మొదలుపెట్టాడు సాయి సుదర్శన్. వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం ఇవ్వలేదు. అవకాశం వచ్చినా శార్దూల్ ఠాకూర్ ప్రదర్శన కూడా అంత బాగోలేదు. అతను ఈ సిరీస్‌లో ఆడిన 2 టెస్ట్‌లలో కేవలం 2 వికెట్లు మాత్రమే తీశాడు. మొదటి టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ లో అతను 3 ఇన్నింగ్స్‌లలో కేవలం 46 పరుగులు మాత్రమే చేశాడు.ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత జట్టు ఇప్పటివరకూ 15 టెస్ట్‌లు ఆడింది. వీటిలో ఇండియా కేవలం 2 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగా, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌లలో



ఓడించింది. 1 మ్యాచ్‌లో భారత్ ఈ వేదికలో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. అయితే భారత్



ఇక్కడ ఏకంగా 9 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఇంగ్లాండ్ గడ్డ మీద భారత్ విజయాలు అంత తేలిక కాదని ఏ వేదిక గణాంకాలు చూసినా అదే చెబుతున్నాయి.

వసీం జాఫర్ ఎంచుకున్న టీమ్ ఇండియా ప్లేయింగ్ 11

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్.

# పాకిస్థాన్?తో మ్యాచ్? ఆడేందుకు భారత్ నిరాకరణ

ప్రపంచ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) టోర్నమెంట్‌లో భారత్– పాకిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన సెమీఫైనల్ మ్యాచ్‌ను టీమిండియా బహిష్కరించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్– పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో భారత లెజెండ్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత్ జట్టు ఇది వరకే గ్రూప్ దశలోనూ పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. దీంతో ఆ మ్యాచ్?ను నిర్వాహకులు రద్దు చేశారు.




# ఆసియా కప్‌పై అభిమానుల ఆగ్రహం

ఆసియా కప్ 2025లో సెప్టెంబర్ 14న భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌పై పార్లమెంట్ నుంచి గల్లీ వరకు చర్చ జరుగుతోంది. అదే సమయంలో, సోషల్ మీడియా ద్వారా కూడా పాకిస్తాన్‌తో మ్యాచ్‌పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆసియా కప్‌లో జరిగే ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని ప్రజలు అంటున్నారు. భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌పై సోషల్ మీడియాలో పలు రకాల స్పందనలు వస్తున్నాయి, భారత్, పాకిస్తాన్ మధ్య ఆసియా కప్‌లో జరిగే మ్యాచ్‌పై ప్రజల్లో చాలా కోపం ఉంది. అంశ్ అనే యూజర్ బీసీసీఐపై విమర్శలు చేస్తూ తన ఎక్స్ ఖాతాలో, పొరుగు దేశం కారణంగా తమ వారిని కోల్పోయిన వారు భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ను ఎలా చూడగలరని రాశారు. మనం ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలి. ప్రసారం చేసేవారికి ఒక్క రూపాయి కూడా వెళ్ళకూడదు.ఒక యూజర్ తన ఎక్స్ ఖాతాలో, మనం



అందరం భారత్–పాకిస్తాన్ మ్యాచ్ చూడకూడదని నేను అనుకుంటున్నాను అని రాశారు. ఈ యూజర్, మనం మ్యాచ్ చూడకపోతే వాళ్లకు డబ్బులు ఎలా వస్తాయి ఎలా సంపాదిస్తారో చూద్దామని కూడా రాశారు. గబ్బర్ అనే వ్యక్తి ప్రభుత్వం, ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ, భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌పై పార్లమెంటులో ఎవరూ మాట్లాడకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. అసదుద్దీన్ ఒవైసీ (లోక్‌సభ సభ్యుడు) మాత్రమే మాట్లాడారు. ప్రతిపక్షాల నుంచి




ఏమీ రాలేదు. టోస్ట్ రెండు వైపులా వెన్న రాసినట్లు ఉంది అని విమర్శించారు. ఎక్స్‌లో, మరొక యూజర్ భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను ట్యాగ్ చేస్తూ, మీరు నిజమైన దేశభక్తుడని మేము ఇప్పటివరకు అనుకుంటున్నాము, కాని భారత్ %జం% పాకిస్తాన్ ఆసియా కప్ మ్యాచ్‌పై మీ మౌనం మమ్మల్ని నిరాశపరిచింది. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ప్రశ్నించారు. ఈ వ్యక్తి పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యుల బాధను వీడియో ద్వారా చూపించారు.



# చెట్టు ఆనవాళ్ల కోసం వెతుకుతున్న పిట్ట

**'మనం చెదిరిపోయిన్నాడు మళ్లీ పాత తెలంగాణ వస్తది. బతుకులు ఆగమైతయి. మోసపోతే గోసపడుతం. చెప్పటం నా బాధ్యత. ఒకసారి దెబ్బతింటే..! ఉన్న కూర్పు చెడిపోతే తెలంగాణ సమాజానికి మంచిది కాదు' చేతికి అందివచ్చిన పంట చెడిపోతున్న వేళ రైతు ఆవేదన లాంటిది ఇది. ఎన్నికల నాట జనం పరపర బుద్ధులు పసిగట్టి కేసీఆర్ చేసిన హితబోధ. నిండా 18 నెలల పొద్దు గడవలేదు. కండ్లముందర తెలంగాణ సత్తెనాశనమైంది. ఈనగాచి నకల పాలైంది. పద్నాలుగేండ్లు బాపు బరిగీసి కొట్లాడిన కొట్లాట.. చావు నోట్లో తలపెట్టి పట్టుకొచ్చిన ప్రతిఫలం.. విశ్వకర్మ తీరు పదేండ్లుమస్తిష సారం తీసి కూర్చిన కూర్పు పాడి రాకుండపోయింది. ఇప్పుడిక బాధపడి చేయగలిగింది కూడా ఏమీ లేదు. కాంగ్రెస్ స్వభావమే మోసం. అది తేలిపోయింది, తేటతెల్లమైంది.ఏనాటి రాతో ఏలినాటి శనో..! 'మంది మాటలిని మారుమానం బోతే మళ్లొచ్చేసరికి ఇల్లు ఆగమయ్యే' అన్నట్టు ఏంది మనకీ గోస. ఒక ఓటేసిన పాపానికి ఎవడి జాగీరనీ? నీళ్లను మళ్లిస్తున్నరు. కాళేశ్వరాన్ని పండబెట్టి, తెలంగాణను ఎండబెట్టి, నదులను వరుసబెట్టి సాగనంపుతున్నరు? పొరుగు రాష్ట్రం సీఎం చంద్రబాబు గోదావరి నీళ్లు మళ్లించి లేని చోట బనకచర్ల కడుతానంటే.. 'సరే కూర్చొని మాట్లాడుకుందాం రండీ' అని రెడ్‌కార్పెట్ పరిచిండు. ఇక్కడైతే బాగుండదు. బయటపడుతదని ఢిల్లీలో వేదిక పెట్టుకున్నరు. బాబే షెడ్యూల్, ఎజెండా ఖరారుచేస్తే.. బనకచర్ల అంటే బాయికాట్ అని రేవంత్ రియాక్షన్ ఉత్తరం రాసి తెలంగాణ ప్రజలను నమ్మించిండు. అదేరోజు రాత్రికల్లా పరుగు పరుగున ఢిల్లీకి వెళ్లిపోయిండు. చంద్రబాబు కనుసన్నల్లో వేసిన సాంకేతిక కమిటీకి రేవంత్‌రెడ్డి కమిట్‌మెంట్ ఇచ్చివచ్చిండు. నెల రోజుల్లో కమిటీ రిపోర్టు ఇస్తుంది. కమిటీ రిపోర్టుకు ఒప్పుకుంటామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్టు ఆయనే చెప్పకనే చెప్తున్నాడు. జనిగెలు బర్రె నెత్తురు పీల్చినట్టు గోదావరి నీళ్లను పీల్చి పిప్పిచేసే ప్రాజెక్టు బనకచర్ల. మన వాటా గోదావరి నీళ్లను రోజుకు రెండు టీఎంసీల చొప్పున ఎత్తిపోసి రాయలసీమను తడిపే ప్రాజెక్టు. అంటే మన కాళేశ్వరం ప్రాజెక్టు కంటే పెద్దది. 100 రోజులకు పైగా నీళ్లు మళ్లించి 200 టీఎంసీలు గుంజేస్తారట. 2026 కల్లా పూర్తిచేసి రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు నీళ్లు మళ్లిస్తామని ఆంధ్ర నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఏపీలో అధికారికంగా ప్రకటించారు.**

నిన్నా మొన్నటిదాకా వరద నీళ్లే తీసుకుంటామని చెప్పిన చంద్రబాబు, ఆయన మంత్రివర్గం కేంద్రం భేటీ తర్వాత 'మా వాటా నీటిని తీసుకుంటం' అని వెన్ను విరుచుకొని ప్రకటించింది. కానీ, మన సీఎం రేవంత్ మాత్రం కేంద్ర జల్‌శక్తి శాఖ భేటీలో బనకచర్ల మీద చర్చే జరగలేదని చెప్పి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా వంచించిండు.పిల్లనిచ్చిన పాపానికి గురువు ఒక్క ఎన్టీఆర్‌కే వెన్నుపోటు పొడిస్తే.. ఓటేసిన పాపానికి శిష్యుడు యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని కుళ్లబొడుస్తున్నడు. వీళ్ల వెన్నుపోటు జల రాజకీయాలతో తెలంగాణలో మళ్లీ ఎన్ని బలిదానాలు జరుగుతాయో?ఇకడో సందర్భం గుర్తుచేయాలి. ఈ వారం నడిమిట్లనే (జూలై 16 నుంచి) ఉత్తరాయనం ముగిసి దక్షిణాయనం జొరబడ్డది. ఖగోళ లెకల ప్రకారం సంక్రాంతి పండుగ నాటినుంచి మొదలై ఆషాఢ శుద్ధ ఏకాదశి వరకు (జూలై 15) ఉత్తరాయనం, అకడినుంచి మొదలై కార్తీక శుద్ధ ఏకాదశి వరకు(జనవరి 14) దక్షిణాయనం. దక్షిణాయనంలో సూర్యకాంతి ప్రభావం స్వల్పమే. ఫలితంగా మనుషుల్లో రోగ నిరోధక శక్తి క్షీణదశలో ఉంటుంది. సరిగ్గా పుష్కరకాలం కింద ఇదే మాసంలో గ్రామీణ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక విప్లవ పునాది పడ్డది. మిషన్ కాకతీయ ప్రణాళికలకు అంకురార్పణ సమయం. ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యాసాగర్‌రావు లాంటి జలరంగ నిపుణుల మేధోమథనం ఊపందుకున్నది. రాత్రింబవళ్లు చర్చలు. రోజుల తరబడి భేటీలు.ఆ ఒత్తిడిలో ఒకసారి కేసీఆర్‌కు స్వల్ప అస్వస్థత అయింది. అగ్గొఅప్పుడు లేచాయి గోతికాడి నకలు. కాలేయం పోయిందని ఒకడు.. కిడ్నీలని ఇంకోడు.. ఆనాటి నుంచి మొదలై ఈనాటి దినపొద్దు వరకు కోరని చావు లేదు. కానీ, కేసీఆర్ మునిపంటి వెనుక ఆ బాధను దిగమింగుకున్నడు. చంద్రబాబుతో పాటు ఆంధ్ర సంతతి విధ్వంసం చేసిపోయిన ఒక్కొక్క రంగాన్ని నిలబెట్టుకుంటా వచ్చారు. కాళేశ్వరం కట్టి నీళ్లు వదిలితే.. కృష్ణా నది బేసిన్‌లో ఉన్న మా ఊరు సూర్యాపేట జిల్లా కర్విరాల కొత్తగూడెంలో మత్తడి దుంకింది. పెద్దగుట్ట, చిన్న గుట్ట కింది భూములు పారినయి. అయనం అంటే ప్రయాణం. భూమి తన చుట్టూ తాను తిరగడం. హరీశ్‌రావుకు అయనంతో పోటీపడటం అంటే ఇష్టం. మాటు ప్రయాణం.. చాటు ప్రయాణం చేసేటోడు కాదు. కారు ముందు సీట్ల తాను కూర్చుంటే.. వెనుక సీట్లలో జలరంగ నిపుణులో.. ప్రాజెక్టు నిష్ణాతులో%ొ% అడపా దడపా జర్నలిస్టులో ఆయనతో సాగిపోయేది. అది ఆయన ట్కస్టైల్. అట్లా కాళేశ్వరం నుంచి కల్వకుర్తి వరకు ఎన్నోసార్లు హరీశ్‌రావుతో కలిసి ప్రయాణం చేసిన అనుభవం నాది. విసుగు, విరామం లేని నిత్య ప్రయాణం. తెల్లవారు ఝాము 2 గంటల వరకు కాళేశ్వరం పనులను పర్యవేక్షించి, మళ్లీ ఉదయం పదిన్నర వరకు కేఎల్ఐ పంపుహౌజ్‌ల వద్ద ఇంజినీర్లతో సమీక్షలు జరిపిన రోజులు కోకొల్లలు. కాళేశ్వరంలో మండ్రగబ్బలు, విషపు తుట్టెల సంచారం. కేఎల్ఐ వద్ద ఎర్ర తేళ్లు, రక్త పెంజర్లు ఎన్నిసార్లు ప్రమాదం తప్పిందో లెక్కే లేదు. బురద భూముల్లో జారిపడబోతూ నిలదొక్కుకున్న సందర్భాలు అతి దగ్గరినుంచి చూశాను. నాకు తెలిసి ఇంట్లో భార్యకు కూడా చెప్పుకొని ఉండరు.మాది నల్లమల అని చెప్పుకునే వాళ్లు పాలమూరు జిల్లా నల్లమల సానువు గ్రామాల్లో ఏం పాముల సంచారం ఎక్కువ ఉంటుందో చెప్పగలరా? ఇప్పుడు కొంత నయమే గానీ పదేండ్ల కింద పాలమూరు ప్రాంతంలో పాముకాటుతో ఎంతమంది ప్రజలు చనిపోయారో తెలుసునా? చంద్రబాబు దొడ్డిదారిన నీళ్లు మళ్లించి బనకచర్ల కడుతుంటే..! మన రేవంత్ రెడ్డి కొలువు కూటం మీదికి వచ్చిన్నాడే కాళేశ్వరం ప్రాజెక్టు మీదికి కాలకూటం వదిలిండు. నెర్రెబాసిన పిల్లర్ పర్రెలకు పుర్రె పెట్టి చూసి ఇగ ఇది పనికిరాని ప్రాజెక్టు అని ప్రకటన చేసిండు. ప్రాజెక్టు మీద కమిషన్ వేసిండు. పరిగెత్తే గోదావరికి నడకనేర్పిన విశిష్టున్ని పిలిచి ప్రాసిక్యూషన్ చేసిండు. మౌన మునిలా.. గంభీరంగా వశిష్ఠ మహాఋషి తీరు కమిషన్ ముందుకు వచ్చిన కేసీఆర్‌ను, ఆయన్ను అనుసరిస్తూ విషణ్ణ వదనంలో నిలబడిన హరీశ్‌రావును చూస్తున్నప్పుడు 8వ తరగతిలో అనుకుంటా మా గోరంట్ల బడి తెలుగు సారు లక్ష్మణాచార్యులు రాగం ఎత్తి చదివి బట్టి పట్టించిన 'విపది ధైర్యమథాభ్యుదయే క్షమా..' భర్తృహరి నీతి శతకంలోని సుభాషితం మదికొచ్చింది. మహాత్ముల ప్రవర్తన ఎలాంటి సమయంలో ఎలా ఉంటుందో చెప్పే సుభాషితం. విపతాలంలో ధైర్యం, అభ్యుదయంలో క్షమాగుణం, జంకు లేకుండా చెప్పవలసిన విషయాన్ని సూటిగా చెప్పగలగటం, రణరంగంలో ఉన్నప్పుడు మొకవోని ఆత్మవిశ్వాసంతో ఉండటం ప్రకృతిసిద్ధ మహాత్ములకే సాధ్యమని సుభాషితం సారాంశం. అన్ని గుణాలున్నందుకే తెలంగాణ జన జాతులకు కేసీఆర్ బాపు అయ్యిండు. జీవితకాల లక్ష్యాన్ని పుష్కరకాలంలో సాధించి నిలబెట్టిండు. గుజరాత్‌లో సర్దార్ సరోవర్ డ్యాం కట్టేటప్పుడు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ మూడు రాత్రుళ్లు ప్రాజెక్టు దగ్గర పడున్నారట. దీన్నొక అద్భుత క్రతువుగా నేటికీ చెప్పుకుంటారు. అక్కడి మీడియా అయితే ఆ రోజుల్లో మోదీని ఆకాశానికెత్తింది. నిద్ర లేని రాత్రులు లెక్కలేనన్ని గడిపి, గోదావరి నీళ్లను 600 మీటర్లు ఎత్తిపోసి, బీడుబడ్డ భూముల మీదికి నీళ్లు మలిపిన కేసీఆర్ జల సంకల్పాన్ని ఏమని పొగడాలి. ఆయనకు ఎందుకీ నిందలు. తెలంగాణలో కాకుండా మరే ప్రాంతంలో చేసినా వెయ్యేండ్ల కీర్తి పొందేవారు. చెడగొట్టడం ఎర పని? దీనికి కాలమానం, కొలమానం ఏముంటుంది. కడివెడు తేనెల నీటి చుక వేసినంత సులువు. కానీ పువ్వు పువ్వు నుంచి పుప్పొడి తోడి మకరందాన్ని మధువుగా మలిచే తేనెటీగకే ఆ కష్టం తెలుసు. తెలంగాణ ఉద్యమంలో పాత్రే లేనివాళ్లు.. ఇప్పటికీ 'జై తెలంగాణ' అనని వాళ్లు తెలంగాణ భవిష్యత్తును కూలదోస్తున్నరు. చట్టసభల తీర్మానం లేకుండా ఏకపక్షంగా హోటల్ గదుల్లో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నరు. పొరుగు రాష్ట్రాలకు నీళ్లను మళ్లిస్తున్నరు. కాసింత చూసీ చూడనట్టు ఉంటే నదులు దారి మళ్లిపోతున్నయి. ఇంకా మనం ఆదమరిచి ఉంటే సరిహద్దులు చెరిగిపోతయి. సమైక్యవాదం ముందుకొస్తది. తెలంగాణ ప్రజల్లారా ఔర్ ఏక్ ధక్కా ఆసన్నమైనది. మన కోసం.. తడి తప్పిన మన పంట భూముల కోసం.. సజీ వ జలధారల కోసం.. సకల జీవరాశుల గమనం కోసం.. మళ్లీ పిట్ట వాలిన చెట్టు ఆనవాళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలి.




అక్షరకలం
తెలుగు దినపత్రిక











# మరోమారు రష్మిక-విజయ్ కాంబో

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఉస్తాద్, ఓజిలను పూర్తి చేసే పనిలో పవన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.




# విజయ్ దేవరకొండ.. కింగ్‌డమ్ నేడు విడుదల

విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ- ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు- కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ- లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.




# హిందీ చిత్రాల గురించి పెద్దగా తెలియదు: మురుగదాస్

వైవిధ్యమైన కథలను ప్రేక్షకుల ముందుకుతీసుకురావడంలో ముందుంటారు దర్శకుడు మురుగదాస్. ప్రస్తుతం శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో 'మదరాసి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. హిందీ సినిమాల విషయంలో తనకు ఏమీ తెలియదని అన్నారు. ఈ విషయంలో తాను దివ్యాంగుడనని ఒప్పుకున్నారు. మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్‌ఖాన్ హీరోగా ఇటీవల వచ్చిన 'సికందర్' ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన స్పందించారు. భాష విషయంలో తాను కొంత గందరగోళానికి గురైనట్లు- తెలిపారు. నా మాతృభాష (తమిళ్)లో ప్రాజెక్ట్‌లు చేయడం నాకు సులువు. బలంగా కూడా అనిపిస్తుంది. ఇక్కడి వారికి ఏ కథ నచ్చుతుందో నాకు తెలుసు.

# లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ

సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది.






# ఆర్‌సీబీ నుంచి విరాట్ కోహ్లీని తప్పించేందుకు భారీ స్కెచ్

## మాజీ ఇంగ్లాండ్ స్టార్ మొయిన్ అలీ సంచలన వ్యాఖ్యలు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి ఐపీఎల్ ట్రోఫీని గెలిపించడంలో విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం పాటు కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, అనేక సవాళ్లను ఎదుర్కొన్నాడు. అయితే, 2019లో కోహ్లీ కెప్టెన్సీని తొలగించి, మరో ఆటగాడికి పగ్గాలు అప్పగించే ఆలోచన యాజమాన్యం చేసిందన్న సంచలన విషయాన్ని మాజీ ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ మొయిన్ అలీ ఇటీవల




వెల్లడించారు. ఈ వార్త క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. ఐపీఎల్ చరిత్రలో బెంగళూరు కి 2019 సీజన్ ఒక పీడకలగా మిగిలిపోయింది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో, జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలు మాత్రమే సాధించి, పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఈ ఘోర ప్రదర్శన అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేయడమే కాకుండా, ఫ్రాంచైజీ లోపల పెద్ద మార్పులకు, ముఖ్యంగా నాయకత్వ మార్పుకు దారితీసేలా అంతర్గత చర్చలను రేకెత్తించింది. అప్పట్లో జట్టులో భాగమైన మొయిన్ అలీ వెల్లడించిన ప్రకారం, కోహ్లీ స్థానంలో పార్థివ్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించే విషయాన్ని ఫ్రాంచైజీ సీరియస్‌గా పరిశీలించింది. "అవును, అతడు (పార్థివ్) దాదాపు కెప్టెన్ అయ్యేవాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను" అని మొయిన్ అలీ ఓ మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. "గ్యారీ కిర్‌స్టన్ అక్కడ కోచ్‌గా ఉన్న చివరి సంవత్సరంలో, పార్థివ్ కెప్టెన్ కావడానికి సిద్ధంగా ఉన్నాడు. అతడికి అద్భుతమైన క్రికెట్ మెదడు ఉంది. అప్పట్లో అదే చర్చ జరిగింది" అని అలీ వెల్లడించారు. అయితే, ఏ కారణాల వల్ల ఈ మార్పు జరగలేదో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. విరాట్ కోహ్లీ 2013లో డేనియల్ వెటోరి నుంచి పూర్తిస్థాయి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్నాడు. 2021 వరకు అతను నడిపించాడు. ఆ తర్వాత తన పనిభారాన్ని తగ్గించుకోవడానికి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అతని కెప్టెన్సీలో 2016లో ఫైనల్‌కు చేరినప్పటికీ, ఐపీఎల్ ట్రోఫీని గెలవలేకపోయింది. 2017లో ఎనిమిదో స్థానంలో, 2019లో మళ్ళీ అట్టడుగు స్థానంలో నిలవడంతో, కోహ్లీ నాయకత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. అతని వ్యూహాలు, తరచుగా ప్లేయింగ్ 11లో మార్పులు జట్టు అస్థిర ప్రదర్శనలకు కారణాలుగా పేర్కొనబడ్డాయి. 2021లో కోహ్లీ కెప్టెన్సీ నుంచి వైదొలగిన తర్వాత, ఫాఫ్ డు ప్లెసిస్‌కు పగ్గాలు అప్పగించింది. ఆ తర్వాత రజత్ పాటిదార్ కెప్టెన్సీలో 2025లో తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ విజయంలో కోహ్లీ బ్యాట్స్‌మెన్‌గా కీలక పాత్ర పోషించాడు, యువ ఆటగాళ్లకు మార్గదర్శకుడిగా వ్యవహరించాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే ఫ్రాంచైజీకి 18 సీజన్ల పాటు ఆడిన ఏకైక ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. మొయిన్ అలీ చేసిన ఈ వ్యాఖ్యలు అప్పట్లో కోహ్లీ ఎదుర్కొన్న ఒత్తిడిని, అతని కెప్టెన్సీపై జరిగిన అంతర్గత చర్చలను మరోసారి తెరపైకి తెచ్చాయి. ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా, విరాట్ కోహ్లీ ఆర్‌సీబీకి ఒక ఐకాన్‌గా, అభిమానుల గుండెల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు.



# ఆస్ట్రేలియా పేసర్ జాన్ హేస్టింగ్స్ చెత్త రికార్డు

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 టోర్నమెంట్‌లోని 14వ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో ఒక వింత సంఘటన ఎప్పటికీ గుర్తుండిపోతుంది. లీసెస్టర్‌లోని గ్రేస్ రోడ్ మైదానంలో పాకిస్తాన్ ఛాంపియన్స్, ఆస్ట్రేలియా ఛాంపియన్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్ 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. అయితే, మ్యాచ్ ఫలితం కంటే కూడా ఆస్ట్రేలియా ఛాంపియన్స్ పేసర్ జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ గురించే పెద్ద చర్చ నడుస్తోంది. ఎందుకంటే, ఆ ఓవర్ పూర్తి కాకముందే మ్యాచ్ ముగిసిపోయింది. ఆస్ట్రేలియా ఛాంపియన్స్ తరఫున 8వ ఓవర్ వేయడానికి వచ్చిన జాన్ హేస్టింగ్స్, తన బౌలింగ్‌తో క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఈ ఓవర్‌లో అతను ఏకంగా 12 వైడ్‌లు, ఒక నో బాల్ వేశాడు.



అంటే, 13 ఎక్స్ ట్రా బాల్స్. మొత్తంగా అతను 18 బంతులు వేశాడు.. కానీ అందులో కేవలం 5 బంతులు మాత్రమే వేశాడు. ఆ ఓవర్ పూర్తి కాకముందే పాకిస్తాన్ ఛాంపియన్స్ జట్టు సులువుగా లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. హేస్టింగ్స్ ఈ ఓవర్‌లో 20 పరుగులు సమర్పించుకోవడమే కాకుండా, మ్యాచ్ కూడా ముగిసిపోయింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ ఛాంపియన్స్ కెప్టెన్ షోయబ్ మాలిక్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అతని నిర్ణయం సరైనదే అని నిరూపితమైంది. ఆస్ట్రేలియా ఛాంపియన్స్ జట్టు కేవలం 74 పరుగులకే కుప్పకూలింది. మొత్తం జట్టు 11.5 ఓవర్లలోనే పెవిలియన్ చేరింది. పాకిస్తాన్ మాజీ స్పిన్ దిగ్గజం సయీద్ అజ్మల్ తన అద్భుతమైన బౌలింగ్‌తో 6 వికెట్లు పడగొట్టగా, ఇమాద్ వసీం 2



వికెట్లు తీసుకున్నాడు. కంగారూ ఛాంపియన్స్ జట్టు తరఫున బెన్ డంక్ అత్యధికంగా 26 పరుగులు చేశాడు. 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన పాకిస్తాన్ ఛాంపియన్స్ ఓపెనర్లు ఎలాంటి తప్పు చేయలేదు. జట్టు 7.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించి ఘన విజయం సాధించింది. షర్జీల్ ఖాన్ 23 బంతుల్లో 32 పరుగులు, షోయబ్ మక్సూద్ 26 బంతుల్లో 28 పరుగులు చేసి జట్టుకు ఏకపక్ష విజయాన్ని అందించారు. అద్భుత ప్రదర్శన చేసిన సయీద్ అజ్మల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ మ్యాచ్ పాకిస్తాన్ అద్భుతమైన విజయానికి గుర్తుండిపోవడమే కాకుండా, జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ క్రికెట్ చరిత్రలోని అత్యంత వింత క్షణాలలో ఒకటిగా నిలిచిపోయింది.



# టీమిండియా స్టాఫ్‌తో పిచ్ క్యూరేటర్ వాదనకు దిగాడు

## అందుకే గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు

## టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ

ఐదో టెస్టు వేదికైన ద ఓవల్ మైదానంలో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, పిచ్ క్యూరేటర్ ఫోర్టిస్ మధ్య కాస్త వాగ్వాదం తాజాగా జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ ఇచ్చాడు. ప్రాక్టీస్ చేస్తున్న తమ వద్దకు వచ్చిన ఫోర్టిస్ కాస్త దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నాడు. నిజానికి ఐదో టెస్టు వికెట్ ను గంభీర్ అండ్ కో చూస్తుండగా, అక్కడికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ నుంచి రెండున్నర మీటర్ల దూరం ఉండాలని కాస్త ఘాటుగా చెప్పాడు. అలాగే టీమిండియా సపోర్టింగ్ స్టాఫ్ తో కాస్త వాదనకు దిగాడు. దీంతో గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు. ఫోర్టిస్, గంభీర్ మధ్య జరిగిన వాగ్వాదం సోషల్ మీడియాను షేక్ చేసింది. అసలేం జరిగిందో తెలియక క్రికెట్ అభిమానులు చర్చకు దిగారు. సదరు వీడియోపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక క్యూరేటర్ ఫోర్టిస్ తో గంభీర్ కాస్త దీటుగా జవాబిచ్చాడు. తమకేం చేయాలో చెప్ప జాలవని గంభీర్ పేర్కొన్నాడు. నిజానికి పిచ్ ను పరిశీలించడానికి వచ్చిన టీమిండియా సభ్యులు స్పైక్ షూలు ధరించలేదు. మాములు షూలు మాత్రమే వేసుకుని వచ్చారు. దీంతో పిచ్ కు వచ్చిన ఇబ్బందేమీ లేదు. అయినప్పటికీ, ఫోర్టిస్ ఇందులో కలుగజేసుకుని భారత సభ్యులతో వాగ్వాదానికి దిగాడు. దీంతో గంభీర్ కలుగ జేసుకుని, వేలు చూపుతూ కాస్త వార్నింగ్ ఇచ్చాడు. దీంతో ఈ వివాదం మొదలైంది. మరోవైపు ఫోర్టిస్ వ్యవహార శైలిపై తాము కంప్లైంట్ చేయబోమని టీమ్ మేనెజ్మెంట్ ప్రకటించింది. ఈ వేదికపై ఇంగ్లాండ్, ఇండియా ల మధ్య మ్యాచ్ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటివకే సిరీస్ లో 2–1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ లో భారత్ గెలిస్తే, సిరీస్ సమం అవుతుంది. లేకపోతే, 3–1తో ఇంగ్లాండ్ సొంతం అవుతుంది. దీంతో ఈ మ్యాచ్ లో గెలుపు టార్గెట్ గా టీమిండియా బరిలోకి దిగుతోంది. మంగళవారం ప్రాక్టీస్ కు అందరి కంటే ముందుగా సాయి సుదర్శన వచ్చాడు. తొలి టెస్టు తర్వాత నాలుగో టెస్టులో చోటు దక్కించుకున్న సాయి.. చాలా సేపు సాధన చేశాడు. నాలుగో టెస్టులో ఒక అర్థ సెంచరీతోపాటు డకౌట్ అయ్యాడు. దీంతో ఈ మ్యాచ్ లో రాణించాలని భావిస్తున్నాడు. అలాగే పేసర్ అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ కూడా చాలాసేపు ప్రాక్టీస్ చేశారు. ఏదేమైనా ఫోర్టిస్ తో గంభీర్ సంవాదం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద టౌన్ గా మారింది.

# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు

## బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

**లండన్,**

భారత్–బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు– ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్–బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్–2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ– వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ–లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు– చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్–బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... అదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్–బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ–ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు–చేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్– బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు– ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

### జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు









**హైదరాబాద్,**

హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ – అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లోనూ తెలంగాణ –అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.


# మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

### సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న

**హైదరాబాద్,**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

# 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం





### ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సీఎం

### అధికారులతో సమీక్షించన చంద్రబాబు

**అమరావతి**

రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ఎ÷-లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ఎ÷-లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు- అమరావతిలో బయోడైవర్సిటీ- ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం

### సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపకల్పన

### క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**వనపర్తి,**

: సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగు తోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటం ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అంద జేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- బాధ్యతలు మరింత విస్తరించ బోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు. ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ- చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు








# అమ్మా నువ్వే.. మా హిమ్మత్

## మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత కు

## కానుకుర్తి మహిళా రైతుల కన్నీటి వేడుకోలు...

(అక్షర కలం ప్రతినిధి )



అమ్మా..మాకోసం మాట్లాడే వాళ్లు లేరు..మా గోడు వినేవాళ్ళు లేరు..మా ఊరికి కష్టం వచ్చింది.. కళ్ళ ముందు గూడు చెదిరి.. ఊరు మునిగి పోతే బతుకుడు ఎట్లా..? భూమిని నమ్ముకుని బతికేటోల్లం భూమి నిడిసి ..తావు నిడిసి పొమ్మంటున్రు పుట్టినమ్ ఇక్కడనే గిట్టేది ఈడనే.. మా కోసం నిలబడే లీడర్ నువ్వే..మా గొంతు నువ్వే వినిపించాలే..నాకిప్పుడు నువ్వే దిక్కు.. అమ్మా నువ్వే మాకు హిమ్మత్ అని కొడంగల్ నారాయణ పేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూనిర్వాసితులుకానుకుర్తి మహిళా రైతులు కూలీలు మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత గారికి తమ గోడును వెళ్లబోసుకున్నారుగురువారం భూ నిర్వాసిత ప్రాంతం లో కవిత పర్యటించారు గ్రామస్థులతో మాట్లాడారు దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు ఈ సందర్భంగా మహిళా రైతులు కూలీలు కవితను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు కొందరు మహిళలు గుండెల్లో బాధను వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతం అయ్యారు మహిళల బాధలను చూసి కవిత తీవ్రంగా చాలించారు మహిళల కన్నీళ్లు తుడుస్తూ వారికి ధైర్యం చెప్పారు నేనున్నాను అని భరోసా ఇచ్చారు మహిళలను అక్కున చేర్చుకుని అందరినీ పలకరిస్తూ న్యాయం కోసం మీతో పాటు నిలబడతాఅని చెప్పారు నిర్వాసితులకు అండగా నిలిచిన కవితమ్మ కు రుణ పడి ఉంటామని స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# పండుగ సాయన్న జయంతి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ....



(అక్షర కలం ప్రతినిధి):

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకల పోస్టర్ ను బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ, పండుగ సాయన్న పోరాటం కేవలం భౌతికదోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం సాగిన పోరాటం. సాయన్న వారసత్వాన్ని కేవలం జయంతి నాడు గౌరవించడంలో కాదు ం ఆయన కలల తెలంగాణను నిజం చేసే దిశగా బీసీలు, బహుజనులు రాజ్యాధికారానికి అడుగులు వేయాలన్నదే ఆత్మగౌరవం."బీసీలు తమ సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం సంఘటితమవాలని, రాజకీయ తలంపులకోసం కాకుండా, సామాజిక న్యాయ సాధన కోసం పండుగ సాయన్న జయంతిని ఆగస్ట్ 08 వ తేదీనా గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ కుమార్ చేసిన అవినీతి అక్రమాలపై వెంటనే సిబి సిఐడి తో విచారణ జరిపించాలి.

## తెలంగాణ జన సమితి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ

హైదరాబాద్:

జూలై 31( అక్షర కలం)

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ లో అసిస్టెంట్ డైరక్టర్ అశోక్ కుమార్ చేసిన అవినీతి అక్రమాలపై వెంటనే సిబి సిఐడి విచారణ జరిపించాలని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనేక అంశాలలో హె.సి.ఏ లో జరిగిన అవినీతి అక్రమాల లాగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీలో కూడా జరిగినందున వీటిపై కూడా విచారణ చేపట్టాలని చంద్రగిరి సత్యనారాయణ ఒక పత్రికా ప్రకటన లో పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ లోని మరో అధికారిని సైతం ఇంక్రిమెంట్ ల పేరిట ప్రతి నెల 50 వేల రూపాయలను ప్రభుత్వ సోమ్మును కాజేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. అశోక్ కుమార్ కూడా ఫోర్జరీ సంతకాలతో ప్రమోషన్ పొంది ప్రభుత్వ సోమ్మును దోచుకున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి ఎ.డి అశోక్ కుమార్ కి నేటితో రిటైడ్ మెంట్ ఉన్నందున దోచుకున్న సోమ్మును ప్రభుత్వానికి తిరిగి ఇచ్చే వరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# క్రీడలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయి,..

అక్షర కలం ప్రతినిధి : జులై 31

ఈరోజు గురువారం నాడు మిర్యాలగూడ పట్టణంలో,బీసీ భవనంలో కరాటే , జూడో సబ్ జూనియర్ పోటీలు , మాస్టర్ శ్రీధర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగాయి, ఈ పోటీలలో నెగ్గిన అభ్యర్థులు ఆగస్టు 5 6 7 వరంగల్ లో జరుగు సబ్ జూనియర్ జూడో పోటీలలో పాల్గొంటారు, ఈ కార్యక్రమంలో ఎస్కే పర్వేజ్ జుడో జిల్లా సెక్రెటరీ, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మారం శ్రీనివాస్ బీసీ జేఏసీ కన్వీనర్, దాస రాజు జయరాజు బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ బీసీ జేఏసీ కో కన్వీనర్,లాయర్ ఉమాశేఖర్ గారు, పేరెంట్స్ పాల్గొన్నారు.



# బిసి బిల్లు సాధన కోసం 4,5,6,7 తేదీల్లో 72 గంటల పాటు నిరాహార దీక్ష

– యుపిఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

బిసి బిల్లు సాధన కోసం ఆగష్టు 4,5,6,7 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 72 గంటల పాటు నిరాహరదీక్ష చేపడుతున్నట్లు యునైటెడ్ ఫూలే ఫ్రంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని బిసిలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బిసి బిల్లు కోసం కవిత నేతృత్వంలో అంతా ఐక్యమై ఉద్యమించనున్నట్లు తెలిపారు. కవితక్క పోరాటాల ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై ఆర్డినెన్స్ తెచ్చినట్లు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింల శాతం ఎంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో బిల్లు తెచ్చి కేంద్రంలో బిజెపితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కలిసి డ్రామాలాడుతోందన్నారు. బిసిలోని ఉపకులాల వృధ్య తగాదా పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఇంకెన్నాళ్లు బిసిలను మోసం చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే 42 శాతం బిల్లును ఆమోదించాలన్నారు. రిజర్వేషన్లు ఇచ్చే వరకూ కవితక్క నేతృత్వంలో పోరాడతామన్నారు. రిజర్వేషన్లు ఖరారయ్యాకనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలన్నారు. బిల్లు కోసం జరిగే 72 గంటల పాటు నిరాహారదీక్షలో బిసిలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకురాళ్లు ఎం.భారతి, జిల్లా నాయకురాలు గట్టు కరుణ, యూత్ ప్రెసిడెంట్ నాగేందర్, నేతలు ఉదయ్‌కిరణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

చెన్నై,

తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది.దివంగత నేత జయలలితకు అత్యంత నమ్మకస్థుడుగా ఉన్నమాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలగారు. ఈ మేరకు మాజీ మంత్రి, సెల్వంకు నమ్మినబంటు రామచంద్రన్ ప్రకటించారు. ఆయన ప్రకటిస్తున్న సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు– ప్రకటించడం గమనార్హం. ఎన్డీయే కూటమితో పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు– ఆ ప్రకటనలో తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పన్నీర్ సెల్వం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నట్లు– పేర్కొన్నారు. పొత్తుల గురించి ఇప్పుడు ప్రస్తావించాల్సిన సమయం కాదని, ఎన్నికల ముంగిట ఆ అంశం గురించి మాట్లాడతామని అన్నారు. మరోవైపు ఇటీవల సినీనటు–డు విజయ్ ప్రారంభించిన తమిళ వెట్రి కళగ (టీవీకే)తో ఓపీఎస్ చేతులు కలిపే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది. పన్నీర్ సెల్వాన్ని విలేకరులు పొత్తుల అంశం గురించి ప్రస్తావించగా.. కాలమే చెబుతుంది అంటూ.. సమాధానం దాటవేశారు. పన్నీర్ సెల్వం ఒకానొక సమయంలో ఏఐఏడీఎంకేలో కీలకంగా వ్యవహరించారు. ఎన్డీయే కూటమిలోనూ ముఖ్యపాత్ర పోషించారు. అయితే, పార్టీలో ఏర్పడిన అంతర్గత కలహాలతో బహిష్కరణకు గురైన ఆయన.. సొంతంగా తన వర్గాన్ని విస్తరించుకున్నారు. తాజాగా ఎన్డీయే నుంచి కూడా బయటకు రావడం.. 2026 అసెంబ్లీ ఎన్నికల ముంగిట తమిళ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

# ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

## కేంద్రానికి శశిథరూర్ సూచన

న్యూఢిల్లీ,

ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గదన్ని కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపి శశిథరూర్ అన్నారు. ఇఇ మన వాణిజ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు– అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత వాణిజ్యానికి అమెరికా అతి పెద్ద మార్కెట్. మన ఎగుమతులే 87–90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయి. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు– ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చు. టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం కలుగుతుంది. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించొచ్చు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థం లేనివిగా ఉన్నాయి. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉంది. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేం. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని థరూర్ పేర్కొన్నారు. తర్వాత ఎం జరుగుతుందనేది కొనసాగుతున్న చర్చలపై ఆధారపడి ఉంటు–ందన్నారు. అమెరికా ఒత్తిడికి లొంగి పోకుండా.. న్యూఢిల్లీ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు– పెనాల్టీలు విధించారు. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానున్నట్లు– తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూఢిల్లీ ఒకటని ఈ సందర్భంగా మళ్లీ ఆరోపించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు సంబంధం లేదని ఆయన మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటు–న్నాయని వ్యాఖ్యానించారు.

# భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

## కేంద్రంపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,

భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు.

# ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రజలు సామాజిక బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జర్వం లక్షణాలు ఉంటే ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

### కూసుమంచి మండలం కేంద్రంలోని, ఆయుర్వేద, యునానీ, హెూమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కూసుమంచి మండలం కేంద్రంలోని ఆయుర్వేద, యునానీ, హెూమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి. సేవలు, మందుల అందుబాటు, సూచిక బోర్డు, వైద్య సేవలు, ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి, ప్రసూతి కాన్పుల గది, అపరేషన్ థియేటర్ పరిశీలించారు. డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను



చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యం పై సమగ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్ధతిని వివరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.గర్భిణిల కాన్పుల గదిలో కావాల్సిన



వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించి, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వైద్యాధికారులు డా. సాయికుమార్, డా. లక్ష్మిలోహిత, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# జిల్లా క్లూస్ టీమ్ కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ..

నేరం జరిగిన ప్రదేశంలో నమూనాలను సేకరించి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేర దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చు.. ఎస్పీ






నల్లగొండ జూలై 31 ( అక్షర కలం ప్రతినిధి ):

జిల్లా క్లూస్ టీమ్ కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని జిల్లా ఎస్పీ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించి మాట్లాడుతూ ఇక నుంచి నేరం జరిగిన ప్రదేశానికి క్లూస్ టీం త్వరితగతిన చేరుకొని,నేర నమూనాలను సేకరించుటకు నూతన సాంకేతిక టెక్నాలజీతో డి.ఎన్.ఎ.శాంపిల్ కలెక్షన్ కిట్, రక్త నమూనా మరియు సేమన్ కలెక్షన్ కిట్, నార్కోటిక్ డిటెక్షన్ కిట్, పేలుడు పదార్థాల డిటెక్షన్ కిట్, ఎల్.ఈ.డీ. సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్, నేర ఆధారాలను భద్ర పరచి ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ లాంటి అన్ని సదుపాయాలు ఈ వాహనంలో కలిగి ఉంటాయని అన్నారు. ఎప్పుడైన హత్యలు ,మానభంగాలు, అనుమానస్పద మరణాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, దొంగ తనాలు జరిగినప్పుడు ఈ పరికరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగి ంచు కుంటూ నేర దర్యాప్తు విషయంలో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. అన్ని సదుపాయాలు ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనం లో ఉండడం వలన నేర పరిశోధన సులభతరం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్,ఆర్.ఐ లు సూరప్ప నాయుడు,సంతోష్,నరసింహ క్లూస్ టీమ్ ఇంచార్జి ఎస్.ఐ శివ పాల్గొన్నారు.

# మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 21 సంవత్సరాల జైలు మరియు జరిమాన

– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ .

నల్లగొండ జూలై 31 (అక్షర కలం ప్రతినిధి ):



నార్కట్పల్లి మండల పరిధికి చెందిన వలిగొండ వెంకన్న తండ్రి నర్సింహ, కట్టంగూర్ మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతి చేసి మోసం చేసిన కేసులో నిందితుడుకి గౌరవనీయ %ాజె-××% కమ్ %ాజు/ా% కోర్టు,అత్యాచారం మరియు %ాు% కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టు %ఖ/ం 420,376 శీట ఖాజ ఖఖం వవషి 5(1) ఒ6 శీట ాజా ాచీ- 2012 బఅవతీ వవఎ.235(2) జతీ/ా.జ% ప్రకారం నిందితునికి 21 సంవత్సరాల జైలు మరియు జరిమాన విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

కేసు వివరాలు.

2018 వ సంవత్సరంలో నిందితుడు నార్కట్పల్లి మండలానికి చెందిన వాడపల్లి వెంకన్న,కట్టంగూర్ మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను పరిచయం చేసుకొని మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని గర్భవతి చేసిన తర్వాత పెళ్లి చేసుకొనని మోసం చేయడంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు కట్టంగూర్ పోలీస్ స్టేషన్ లో తేది 20-04-2018 లో నిందితుని పై %ఙీ.వీ.64/2018 ఖ/ం, 376,420,ఖాజ, వవఎ12 శీట జాశీఎంశీ ఖష్% 2012.క్రింద కేసు నమోదు చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించగా వాదోపవాదల అనంతరం నేడు నిందితునికి మొత్తం 21 సంవత్సరాల జైలు మరియు 30000/- జరిమాన మరియు బాధితురాలికి 10,00,000/-(పది లక్షల రూపాయలు)ని పోక్సో చట్టం-2012 సెక్షన్ 3 ద్వారా పరిహారం త్వరితగతిన చెల్లింపును చేయాలని %ఙూా% ఆదేశించింది.

## రిటైర్డ్ ఎస్ ఇ మధుసూదన్ రావు మృతి



నాగార్జునసాగర్ జులై 31 : నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీకి చెందిన రిటైర్డ్ సూపరింటెంట్ ఇంజనీర్ జి. వి.వి. ఎస్. మధుసూదన్ రావు (68)గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి కన్నుమూశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు పలు హోదాల్లో సేవలందించారు. తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలు విడిపోయిన తర్వాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ విభాగంలో సూపరింటెండెంట్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు. సాత్వికుడు, స్నేహశీలి, చమత్కారి అయిన మధుసూదన్ రావు మరణం పట్ల నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీర్లు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి తీవ్ర సానుభూతిని తెలియజేశారు. శుక్రవారం నాగార్జునసాగర్ లో మధుసూదన్ రావు అంత్యక్రియలు నిర్వహించనున్నారు.


# జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉంది..?

పెండింగ్ లో ఉన్న హైవే విస్తరణ పనుల పూర్తికి తీసుకుంటున్న చర్యలేంటి..?

ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా ఇచ్చిన కనెక్షన్లు ఎన్ని..?

2020 నుంచి చిన్న పరిశ్రమల మూసివేతకు కారణాలను గుర్తించారా..?

అక్షరకలం/ ఖమ్మం:



తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాల్లో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉంది? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా.. గురువారం మూడు అంశాలపై ప్రశ్నించారు. జాతీయ రహదారులతో పాటు.. ప్రధానమంత్రి ఉజ్వల యోజన ( పీఎంయువై ) కనెక్షన్లు, సూక్ష్మ మరియు మధ్యస్థ పరిశ్రమల మూసివేతకు కారణాలపై ప్రశ్నించారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే లు వేరువేరుగా లిఖిత పూర్వక సమాధానాలు ఇచ్చారు. జాతీయ రహదారులకు సంబంధించి.. సంబంధిత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిస్తూ.. భారత్ మాల పరియోజనలో భాగంగా.. 2017లో దేశవ్యాప్తంగా 34,800 కి. మీ. జాతీయ రహదారుల నిర్మాణాన్ని రూ. 5.35 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో 20,070 కి. మీ ఇప్పటికే నిర్మించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1,719 కి. మీ. మేరా నిర్మాణాలకు గాను.. 874 కి. మీ. పూర్తయినట్లు చెప్పారు. భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అన్నిచోట్ల సకాలంలో పూర్తి చేస్తామని వివరించారు. ఇ ప్రధానమంత్రి ఉజ్వల యోజన ( పీఎంయువై) పురోగతిపై కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి.. సమాధానమిస్తూ.. పేద వయోజన మహిళలకు డిపాజిట్ రహిత ఎల్ పీ జీ కనెక్షన్లను అందించే లక్ష్యంతో 2016 లో ప్రారంభించామని, 8 కోట్ల కనెక్షన్ల లక్ష్యాన్ని సెప్టెంబర్ లో సాధించామని తెలిపారు. మిగిలిన అర్హులైన పేదల కోసం.. 2021లో చేపట్టిన ఉజ్వల 2.0 ద్వారా 2022 డిసెంబర్ లో 1.60 కోట్ల కనెక్షన్ లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ నెల ఒకటో తేదీ నాటి గణాంకాల ప్రకారం 10.33 కోట్ల పీఎంయువై కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని మహిళలు కట్టెల పొయ్యిని వీడేలా చేసి, శ్వాసకోశ ఇబ్బందులను దూరం చేసి, వారి జీవితాల్లో ఈ పథకం గణనీయ ప్రభావం చూపిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2019-20 లో 1,48,480 కనెక్షన్లు, ఉజ్వల 2.0 కింద 2023- 24 లో 32,890, ఈ ఏడాది ఇప్పటివరకు 336 కనెక్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు.ఇ సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే సమాధానం ఇస్తూ... సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ( ఎంఎస్ఎంఈ ) రిజిస్ట్రేషన్ పోర్టల్ 2020లో ప్రారంభమైనట్లు తెలిపారు. పరిశ్రమలు, సంస్థల ద్వారా..దేశ వ్యాప్తంగా 28.49కోట్ల మంది ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పొందారని, తెలంగాణకు సంబంధించి 2020– 21 లో 1.63 లక్షల మంది, 2025 – 26కు సంబంధించి 1.23 లక్షల మంది ఉన్నట్లు గణాంకాలు తెలిపారు. జిడిపిలో ఎగుమతి వాటా 2023 –24 లో 45. 73 శాతం ఉందని, నకిలీ రిజిస్ట్రేషన్, కంపెనీ యజమాని మార్పు.. తదితర కారణాలతో 0.15 శాతం చిన్న తరహా పరిశ్రమలు మూతపడినట్లు వివరించారు.

# పాత మసీదు స్థలంలో షాదీఖానా నిర్మించండి

అనుమతి లేకుండా ఇండ్లమధ్య మసీదు ఏర్పాటు ఇబ్బంది

పాత మసీదుకు బదులు అతి సమీపంలోనే నూతన మసీదు నమాజ్ లకు అనుకూలం

విలేకరుల సమావేశంలో బాధితుడు మహమ్మద్ మహబూబ్ అలీ

అక్షర కలం ఖమ్మం ప్రతినిధి




ఖమ్మం నగరం 14వ డివిజన్ లోని గొల్లగూడెం బొడ్రాయి సెంటర్ లో ఇండ్లమధ్య నిర్మించబడిన పాత మసీదు స్థలంలో షాదీఖానా లేదా ఉర్దూ మదర్సా, లేదా కమ్యూనిటీహాల్ నిర్మించి ముస్లిం ప్రజలందరికి ఉపయోగపడేవిధంగా చేయాలని అదే గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ అలీ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ అలీ మాట్లాడుతూ... పాత మసీదులో నమాజ్ లు చేసుకోవడానికి సరిపడా స్థలంలేక ఇండ్ల మధ్యలో మా ఇంటిని ఆనుకొని ఉండడం వల్ల అసౌకర్యంగా ఉన్నదని భావించి గొల్లగూడెం ముస్లిం పెద్దలు, ముస్లిం ప్రజలు కలిసి అతిసమీపంలోనే కేవలం 150 అడుగుల దూరంలో నూతన మసీదు ఏర్పాటు చేసుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రార్ధనలు చేసుకుంటున్నారన్నారు. అదే గ్రామంలో ప్రార్ధనల కొరకు మరొక మసీదు కూడా ఉందని తెలిపారు. కానీ సరైన స్థలం లేకపోయినా, ఇండ్లమధ్య ఇబ్బంది ఉంటుందన్నా కూడా పాత మసీదులో అనుమతి లేకుండానే మసీదు నిర్మాణం చేస్తున్నారు. ఇట్టి విషయం మసీదు కమిటీ, ముస్లిం పెద్దలకు తెలిపామన్నారు. భారీ శబ్దాలు, కొత్త వ్యక్తులు జమాతులుగా పదుల సంఖ్యలో భక్తి ప్రసంగాలు చేస్తుంటారు. వాటి ద్వారా చిన్న పిల్లలు, వృద్దులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని అడిగినందుకు దౌర్జన్యంగా మాట్లాడుతున్నారు, మా విన్నపాన్ని మన్నించడంలేదు, మాకు మనశ్శాంతి లేకుండా పోయిందని చివరికి, పోలీసు, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుని పేరుతో ఇతరులను ఇబ్బంది పెట్టొద్దని వేడుకున్నారు. నిరుపేదలమైన మాకు ఈ ఇల్లు తప్ప వేరే ఇల్లు లేదు, ఇంటిని వదలి వెళ్లి వేరే చోట ఇల్లు కొనుక్కునే స్తోమతలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మసీదు నిర్మించుకోవాలంటే గొల్లగూడెం గ్రామం పక్కనే ఉన్న 72 ఎకరాల్లో వక్ఫ్ బోర్డు స్థలంలో విశాలమైన ప్రదేశంలో కూడా మసీదును నిర్మించుకోవచ్చన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమం ఆపాలి.

- పాలస్తీనా ప్రజలకు,చిన్నారులకు సంఘీభావంగా ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శనను జయప్రదం చేయండి.
- డి.వై.ఎఫ్.ఐ, ఏ.ఐ.వై.ఎఫ్,పి.వై.ఎల్, బి.ఆర్.ఎస్ యూత్,యూత్ కాంగ్రెస్ యువజన సంఘాల జిల్లా నాయకులు పిలుపు.
- ప్రదర్శన జయప్రదానికి సుందరయ్య భవన్ లో యువజన సంఘాల ఉమ్మడి సమావేశం.

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం:అమెరికా అండతో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమం వెంటనే ఆపాలని,పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా సేవ్ పాలస్తీనా నినాదంతో పాలస్తీనా సంఘీభావ కమిటీ, ఖమ్మం అధ్వర్యంలో ఆగస్టు 7న ఖమ్మంలో వేలాదిమందితో జరిగే భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దానోజు. శ్రావణ్,పి.వై.ఎల్ జిల్లా నాయకుడు రవీందర్,బి. ఆర్.ఎస్ యూత్ జిల్లా నాయకులు బలుసు.మురళి,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగాధర్ లు పిలుపునిచ్చారు.పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా పాలస్తీనా సంఘీభావ కమిటీ, ఖమ్మం అధ్వర్యంలో ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సుందరయ్య భవన్ లో డి.వై.ఎఫ్.ఐ, ఏ.ఐ.వై.ఎఫ్,పి.వై.ఎల్,బి. ఆర్.ఎస్ యూత్,యూత్ కాంగ్రెస్ యువజన సంఘాల ఉమ్మడి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయెల్ గత కొంతకాలంగా పాలస్తీనాపై మారణహోమం సృష్టిస్తూ,చిన్నారులు, మునలివాళ్ళు అన్ని చూడకుండా నరమేధానికి పాల్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి వర్థిల్లాలి,యుద్ధం వద్దు శాంతే ముద్దు అనే నినాదంతో పాలస్తీనా ప్రజలకు,చిన్నారులకు సంఘీభావంగా పాలస్తీనా సంఘీభావ కమిటీ ఖమ్మం అధ్వర్యంలో ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రదర్శనలో ఖమ్మంలో ఉన్న విద్యార్థులు,యువకులు, అభ్యుదయ బదులు,మేధావులు అందరూ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్, రావులపాటి.నాగరాజు,బోడపట్ల.కార్తీక్,వరుణ్,సాయి,నరేష్,ప్రదీప్,సురేష్,లోకేష్,త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.




# సీతారామ ప్రాజెక్ట్ బడ్జెట్ సవరణ అంచనాల పై రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తోపాటు నిధులు విడుదల కోసం గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం:– గోదావరి జలాలు పోలేరు రిజర్వాయర్ అనుసంధానం కోసం దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి వర్గం సవరించిన అంచనాల ఆమోదం తోపాటు నిధులు విడుదల కోసం గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఖమ్మం అర్బన్ రైతు సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 2916 లో రూ 13,0057 కోట్ల రూపాయలు అంచనా తో సీతారామ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం చేయడం జరిగింది అని నేడు రాష్ట్ర ప్రభుత్వం తిరిగి 19,325 కోట్ల రూపాయలు ఖర్చు అంచనా పెంచి రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది అని , నిధులు మాత్రం 2025-26 బడ్జెట్లో కేటాయింపులు 665 కోట్ల రూపాయలు మాత్రమే అని అన్నారు, పెరిగిన అంచనా 6,268 కోట్ల రూపాయలు అని, కేటాయింపులు కి, పెరిగిన ఖర్చు అంచనా కి భూమికి , ఆకాశం కు మధ్య ఉన్న దూరం అంతా ఉందని అన్నారు,సవరణ అంచనాల ఆమోదం తోపాటు నిధులు కేటాయింపులు కూడా పెంచాలని డిమాండ్ చేశారు, గత 2024 ఆగస్టు 15 వైరా రైతు సంబరాల సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి 2026 ఆగస్టు 15 నాటికి సీతారామ పనులు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 7 లక్షల ఎకరాల సాగు భూములు కు నీరు అందిస్తామని ప్రకటించారు అని గుర్తు చేశారు, ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవడం కోసం, రైతులు ప్రయోజనాలు కోసం రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేయుటకు గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, అర్బన్ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎర్రబోయిన గోవిందరావు, వెంకయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు



# 40 కోట్ల వ్యయంతో నిర్మించే నర్సింగ్ కాలేజీకి భూమి పూజ చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి....

అక్షరకలం ప్రతినిధి హైదరాబాద్



### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కామెంట్స్

నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నది.డాక్టర్లు ట్రీట్ మెంట్ చేస్తారు.. పేషంట్ బాగోగులు చూసుకొని,వారికి బ్రతుకుతారని ధైర్యం కల్పించేది నర్సులేఇక్కడ నర్సింగ్ పూర్తి చేసిన వారికి అబ్రాడ్ లో కూడా మంచి డిమాండ్ ఉంది. విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలి..అప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు.

### మీడియాతో....పొలిటికల్ కామెంట్స్

గత కేసిఆర్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది..స్కూల్స్ మూసివేసింది..ఈ జిల్లాకు చెందిన ఆయన విద్యా మంత్రిగా పనిచేసిన జిల్లాకు చేసింది ఏమి లేదు.అప్పులు మా నెత్తిమీద పెట్టిపోయారు. నెలకు 6వేల కోట్ల వడ్డీ కడుతున్నాం.వాళ్ళు చేసిన తప్పును సరిదిద్దుకుంటూ పోతున్నాంఇంకోసారి కూడా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో కొత్తగా లా,ఫార్మసీ కాలేజీ లు రాబోతున్నాయి.4న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ చేసుకోబోతున్నాం..రెసిడెన్షియల్ స్కూల్,మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో లా, ఫార్మసీ కాలేజీలకు అడిగిన వెంటనే మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు.

# పీఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎమ్.సంపత్ రావు నియామకం.

అక్షర కలం/ ప్రతినిధి : జూలై 31



అక్కన్నపేట మండలం జెడ్ పి హెచ్ ఎస్ కేశవాపూర్ లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న ఎమ్. సంపత్ రావు పీఆర్ టి యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి , హర్షం వ్యక్తం చేసిన మండల పిఆర్ టి యు అధ్యక్షులు తిప్పర్తి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గుగులోతు మల్లేశం. ఈ నియామకానికి సహకారం అందించిన సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ లకు కృతజ్ఞతలు తెలిపారు. సంపత్ రావు ఈ పదవిలో ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తారని మండల పిఆర్ టియు బాధ్యులు నమ్మకం వ్యక్తం చేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

అక్షరకలం/ ఖమ్మం ప్రతినిధి:

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు



ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

# మంచి విద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి...

నల్లగొండ జూలై 31 ( అక్షర కలం ప్రతినిధి):




గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి





సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల్లో తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ,నెల రోజుల్లో ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బాత్రూంలు, ఇతర సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. కేరళలో 99.9% అక్షరాస్యత ఉండగా, మన రాష్ట్రంలో 60 శాతం ఉందని , విద్య, నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. నర్సింగ్ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, సెల్ ఫోన్ జోలికి వెళ్ళవద్దని, ప్రజలకు మంచి సేవలు అందించాలని, సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 4 న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కనే 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాటశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా 20 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించనున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 100 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించామని, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్ఎల్ఎం, ఎం ఫార్మసీ, కోర్సులు,భవనాలు మంజూరు చేశారని ,2026-27 సంవత్సరంలో అడ్మిషన్లు సైతం ప్రారంభం కానున్నాయని, లా, ఫార్మసీకి మంచి డిమాండ్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యాభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అంతేకాక గత ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టినప్పటికీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 6000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మంచి విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నర్సింగ్ కోర్స్ చాలా ఉత్తమమైనదని, వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అడుగు అని అన్నారు. రోగులు ముందుగా స్టాఫ్ నర్స్ ని సంప్రదిస్తారని, డాక్టర్ కన్నా స్టాఫ్ నర్స్ ముఖ్యమని, రోగి ప్రాణాలు కాపాడటంలో స్టాఫ్ నర్స్ పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మెడికల్ టూరిజం లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకోవాలని ,ప్రస్తుతం నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవనంలో స్టాఫ్ క్వార్టర్స్ ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

# పాలేరు విద్యాభివృద్ధికి 470 కోట్లు

## – "పేద పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం"

## – తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి

అక్షరకలం/ ఖమ్మం ప్రతినిధి:

పాలేరు నియోజకవర్గంలో విద్యా రంగానికి కొత్త ఊపు తెచ్చేందుకు 470 కోట్ల రూపాయలను విద్యాభివృద్ధి కోసం కేటాయించామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.







"పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదు%ొ% వారిని మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాలకు శంకుస్థాపన

కూసుమంచి పాత జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. "ఈ భవనాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసి ఈ ఏడాదిలోనే విద్యార్థుల కోసం ప్రారంభిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం నాకు గర్వంగా ఉంది" అని మంత్రి అన్నారు.

### 76 మంది బాలికలకు సైకిళ్లు

పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 76 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. "పేద పిల్లలకు ప్రయాణ సౌకర్యం లేక చదువులో వెనుకబడకూడదు. గతేడాది 8, 9, 10వ తరగతుల విద్యార్థినిలు అందరికీ సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో చేరుతున్న విద్యార్థినిలకు కూడా సైకిళు అందిస్తాం" అని తెలిపారు.



### లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు

ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. "పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ పథకాలను కొనసాగిస్తున్నాం. భవిష్యత్తులో కూడా పేదల కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయి" అని ఆయన స్పష్టం చేశారు.

విద్యా రంగానికి 470 కోట్ల రూపాయలు

"గడచిన 18 నెలల్లో పాలేరు నియోజకవర్గానికి 470 కోట్ల రూపాయల నిధులు విద్యాభివృద్ధికి కేటాయించాం. ఐటీఐ, నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి కొత్త శకం తెస్తాయి. చదువు అందరికీ చేరేలా ప్రభుత్వ కృషి కొనసాగుతుంది" అని మంత్రి వివరించారు.

### వ్యక్తిగతంగా సహాయం చేస్తానని హామీ

"ప్రభుత్వ సహాయంతో పాటు అవసరమైతే నేను కూడా వ్యక్తిగతంగా సాయం అందించేందుకు పేద విద్యార్థులకు అండగా ఉంటాను. స్కూల్ అభివృద్ధి కోసం అవసరమైతే స్వయంగా నిధులు సమకూరుస్తాను. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివేలా నా వంతు కృషి చేస్తాను" అని మంత్రి హామీ ఇచ్చారు.

### విమర్శలపై ఘాటు వ్యాఖ్యలు

"పూర్వ ప్రభుత్వ పరిపాలన వల్లే ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. ఇప్పుడు పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకుని, ప్రతి విద్యార్థిని సమాజంలో ఒక ఆభరణంగా తీర్చిదిద్దే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంది" అని మంత్రి వ్యాఖ్యానించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955